హైదరాబాద్ వార్త



## అపార్ట్‌మెంట్లో అగ్నిప్రమాదం

### గుడికి వెళ్లొచ్చేలోగా మంటలు



ఎల్.బి.నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: విజయదశమి సందర్భంగా ఇంట్లో పూజలు చేసుకుని గుడికి వెళ్లొచ్చేలాగా ఇంట్లో మంటలు చిలరేగాయి. దట్టమైన పొగలు రావడంతో స్థానికులు ఆందోళన చెందారు. ఈ సంఘటన చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపిన వివరాల ప్రకారం.. చైతన్య పురిలోని ఎస్‌వి క్లాసిక్ అపార్ట్మెంట్‌లో సోమవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. ఎస్‌వి అపార్ట్మెంట్ 4వ ఫ్లోర్‌లో వుండే ఆర్.ప్రభాకర్‌రావు కుటుంబం విజయదశమి కావడంతో సోమవారం ఉదయం ఇంట్లో పూజ చేసి దీపం వెలిగించి గుడికి వెళ్లారు. వారు గుడికి వెళ్లిన కాసేపటికే ఇంట్లో నుంచి దట్టమైన పొగలు వస్తుండడంతో అపార్ట్‌మెంట్ వసూలు ఫైర్, చైతన్యపురి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన ఫైర్, పోలీసు సిబ్బంది ఫైర్‌ఇంజిన్ సహాయంతో మంటలు అదుపులోకి తెచ్చారు. ప్రమాదంలో ఇంట్లోనే ఫర్నిచర్ కొంతమేరకు అగ్నికి ఆహుతి అయింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నారు.

## మంత్రిని కలిసిన క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి

కంటోన్మెంట్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: హైదాబాద్ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యదర్శిగా ఎన్నికైన దేవరాజ్ కౌని ్సల్ మెంబర్ సునీల్‌లు మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసంలో రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రతినిధులు అమర్ నాథ్, శేషునారాయణ, శివలాల్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణం




పవర్ లిఫ్టింగ్‌లో స్వర్ణ పథకం సాధించిన తేజావత్ సుకన్య బాయ్‌ని అభినందిస్తున్న వై.వి గోపాలకృష్ణమూర్తి

గోషామహల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: రాష్ట్ర స్థాయి తెలంగాణ ఎక్విప్ట్,ఆన్‌క్విప్ట్ బెంచ్ ప్రెస్‌పోటిల్లో బంజార తెగకు చెందిన తేజావత్ సుకన్యభాయ్ తన సత్తా చాటారు.జిహెచ్‌ఎంసి హైదరాబాద్ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఇండోర్‌హాల్‌లో నిర్వహించిన బెంచ్ ప్రెస్ చాంపియన్ షిప్ 2023పోటిల్లో హైదరాబాద్‌కు చెందిన తేజావత్ సుకన్యబాయ్76 కిలల్లో విభాగంలో మొత్తం 140 కేజీల బరువు ఎత్తి స్వర్ణ పథకం సాధించారు. ఆమెకు రెండు స్వర్ణ పథకాలు దక్కాయి.ఈసందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ఏసిఈ ఇంజనీరింగ్ అకాడమీ,సిఎండి వై.వి.గోపాలకృష్ణమూర్తి,రిటైర్డ్ ఐఏఎస్‌తేజావత్ రామచంద్రడు, భూక్యశోభన్ నాయక్,ఎంసిఓ ఈ చీఫ్ కోచ్.వి.ఎన్ రాజశేఖరులు ఆమెను అభినందించారు. వై.వి.గోపాలకృష్ణమూర్తి మాట్లాడుతూ నవంబర్ 22వ తేదిన బెంగుళూర్‌లో జరగబోతున్న జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటిలకు తేజావత్ సుకన్యబాయ్ ఎంపికైన సందర్భంగా అభినం దించారు. పోటిల్లో పథకాలు సాధించి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తనకు సహాయ సహకారాలు అందిస్తున్న చైర్మన్ వై.వి.గోపాలకృష్ణ మూర్తికి సుకన్యబాయ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మినీ శిల్పారామంలో దసరా సంబరాలు



ఉప్పల్, అక్టోబరు 24 ప్రభాతవార్త : ఉప్పల్ మినీ శిల్పారామంలో దసరా సందర్భంగా స్టేట్ హ్యాండ్లూమ్, ఎక్స్పో ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మంగళవారం డా.ప్రసన్నరాణి శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వినాయక కౌతం, మహేశ్వర, మహకాళి, జతిస్వరం, కృష్ణతరంగం, బాల కనకమయ, కళింగ, నర్తన తిల్లాన, జనుత శబ్దం, మండూక శబ్దం, అయిగిరి నందిని, అష్టలక్ష్మి, తదితర అంశాలను కళాకారులు ధన్య, అరోహి, వైష్ణవి, షణ్ముఖ, ప్రియ, జ్యోతి, ప్రణీత, లక్ష్మి,అక్షయ, సుస్మిత, గాయత్రి తదితరులు ప్రదర్శించారు. మంగళవారం సెలవుదినం కావడంతో సందర్శకుల నుంచి మంచి స్పందన ఉందని నిర్వహకులు తెలిపారు.

## అట్లాంటాలో ఘనంగా బతుకమ్మ సంబురాలు

హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త: అమెరికా లోని జార్జియా రాజధాని అట్లాంటాలో బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఎన్ఆర్ఐలు రూపురెడ్డి మనోరంజన్‌రెడ్డి, గుడిపాటి శైలజ కుమారి ఆధ్వర్యంలో ఈవేడుకలను నిర్వహించారు. ఈసంద ర్భంగా మహిళలు పూలతో బతుకమ్మలను ఆలంక రించి జానపద గీతాలు ఆలపించి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత పంచాయితీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఏపీ పంచాయి తీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమం లో జాస్తి మేఘనా నరేంద్ర, శ్రాంత, పద్మ,ప్రీతి, లక్ష్మిశైలజ, అమిత, ప్రసన్న, నేహా, నిఖి పాల్గొన్నారు.



## అంబర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో రావణదహనం

- ➢ చెడుపై మంచికి ప్రతీకగా నిలిచే పండగ దసరా
- ➢ హాజరైన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, గవర్నర్ దత్తాత్రేయ



హైదరాబాద్, అక్టోబరు 24,ప్రభాతవార్త: చెడుపై మంచికి ప్రతీకగా నిలిచే పండగ అని దసరా పలువురు వక్తలు అన్నారు. అంబర్‌పేట్ దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి దసరా సమ్మేళనం అంబర్‌పేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. తొలుత మహంకాళీ ఆలయం నుంచి అమ్మవారిని పల్లకిల్లో ఊరేగింపుగా తీసుకెళ్ళి బుర్జుగల్లి వద్ద పూజలు చేసి అనంతరం మున్సిపల్ మైదానంలో జమ్మిపూజ నిర్వహించారు. అనంతరం పదితలల రావణాసురుడి దహనం నిర్వహించారు. దీనికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, హరియానా గవర్నర్ దత్తాత్రేయ, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్‌లు పద్మ వెంకట్‌రెడ్డి, రమేష్‌యాదవ్,గౌతంరావు, లక్ష్మణ్‌యాదవ్, దేవస్థానం ప్రతినిధులు పంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, జి.లక్ష్మణ్‌గౌడ్, రంగంరాజు, బిందిమల్లికార్జున్ తదితరులు హాజరయ్యారు.



# దసరా కిక్!

### గతంలోకంటే మెరుగ్గా సాగిన లిక్కర్ అమ్మకాలు

హైదరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త: దసరా అంటే సరదాల పండుగ. భక్తి మాట పక్కన పెడితే, మందు ముక్కలేనిదే దసరా పండుగ జరగదు. విభిన్న కులమతాల కలయిక గల భాగ్యనగరంలో నగరవాసులు సరదాల దసరాను "ఫుల్"గా ఎంజాయ్ చేశారు. ముఖ్యంగా మందుబాబులు ముక్క, చుక్కతో పసందు చేశారు. ఓవైపు దసరా మరోవైపు ఎలక్షన్ల నేపథ్యంలో మందుబాబుల్లో మరింత జోష్ పెరిగింది. నేతల నుంచి మాసం, మందు సరఫరా చేయడం తో పండగను మరింత రెట్టింపుగా చేసుకున్నారు. మహానగర పరిధిలో గత నాలుగు రోజుల్లో వందకోట్లకు పైగా అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు అంచనా వేస్తున్నారు. మందుబాబుల జోష్ "మూడు ఫుల్లులు ఆరు బీర్లు" అన్న చందంగా అదిరిపోవడంతో ఇటు మద్యం వ్యాపారులు, అటు ఆబ్కారీశాఖ పంట పండింది. ప్రధానంగా, శుక్ర, శని, ఆది, సోమవారాల్లో గ్రేటర్‌పరిధిలోని 400 మద్యం దుకాణాలు, 500బార్లలో సుమారు 110కోట్ల విలువైన మద్యం అమ్ముడైనట్లు అంచనా వేస్తున్నారు. సాధారణ రోజుల్లో గ్రేటర్ పరిధిలో నిత్యం 10కోట్ల మేర వివిధ బ్రాండ్లకు చెందిన మద్యం,బీర్ల అమ్మకాలు జరుగుతాయని గతేడాదితో పోలిస్తే ఈఏడాది 25శాతం మేర పెరుగుదల నమోదైనట్లు అంచనావేస్తున్నారు. ప్రధానంగా 16-35ఏళ్ల మధ్యనున్న వారు బీరును అధికంగా సేవించగా.. 35-55 మధ్యవయస్కులు విస్కీకి ఓటేయడమ గమనార్హం. జీవనశైలి సమస్యతో బాధపడుతున్నారు బ్రాండీ, రెడ్‌వైన్ వంటి డ్రింక్‌ను కొనుగోలు చేసినట్లు తెలుస్తుంది. దసరాకు ముందు రెండురోజుల నుంచే నగరంలోని వివిధ జిల్లా కేంద్రాలు,గ్రామీణ ప్రాంతాలకు తరలివెళ్లిన వారు సైతం నాణ్యమైన సరుకు దొరుకుతుందన్న నమ్మకంతో నగరం నుంచే కొనుగోలు చేసి పల్లెబాట పట్టినట్లు వ్యాపారులు తెలుపుతున్నారు.

**జోరుగా సాగిన మాంసం అమ్మకాలు..** దసరాకు మందుతోపాటు విందుకూడా ఉండాల్సిందే సోమవారం పండుగ రోజున మటన్ చికెన్ దుకాణాలాన్ని కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. మాంసాన్ని అధిక మొత్తంలో కొనుగోలు చేసేందుకు జనం దుకాణాల ముందు క్యూకట్టారు. వనస్థలిపురంలోని ఓమటన్‌షాప్ వద్ద మాసంప్రియులు సుమారు 2గంటలపాటు వేచిఉన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సాధారణ రోజుల్లో మటన్ ధరలు రూ.800 ఉండగా పండుగ సందర్భంగా 9-1000లకు అమ్మకాలు జరిపారు. దీంతో మద్యతరగతి కుటుంబాలు చికెన్‌ను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించారు. మటన్‌ధరలు పెరగడంతో చికెన్ దుకాణాలకు గిరాఖీ ఎక్కువనే ఉంది. పదిరోజుల క్రితం కిలోచికెన్ 220ఉండగా,పండుగ పేరుతో 240-260వరకు పెంచేశారు. గ్రేటర్ పరిధిలో సాధారణ రోజుల్లో రోజుకు 15నుంచి 20లక్షల కిలోల చికెన్ వినియోగం అవుతుండగా.పండుగ సందర్భంగా రెండు రోజుల్లో 70లక్షల కేజీల అమ్మకాలు జరిగినట్లు వ్యాపారులు తెలిపారు. మంగళవారం ఒక్కరోజే దుకాణదారుడు 500నుంచి 800కేజీలు చికెన్ విక్రయించారని నగరవాసులు చికెన్‌కే అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వ్యాపారి రజాక్ తెలిపారు.

## ఘనంగా దసరా సంబురాలు

### జై శ్రీరాం.. జైజై శ్రీరాం.. నినాదాలతో దద్దరిల్లిన మైదానాలు



సాంప్రదాయ నృత్యాలు చేస్తున్న చిన్నారులు

నార్సింగి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : హిందువులు అత్యంత భక్తి శ్రద్దల మధ్య నిర్వహించుకునే దసరా పర్వదిన సంబురాలు గండిపేట్ మండలంలో ఘనంగా ముగిశాయి. యుగ,యుగాల నుంచి ఆచారంగా వస్తున్న దసరా ఉత్సవాలు గండిపేట్ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైభవంగా ముగిశాయి. మండల పరిధిలోని వట్టినాగులపల్లి, ఖానాపూర్, గండిపేట్, కోకాపేట్, నార్సింగి, మణికొండ, పుప్పాలగూడ, నెక్‌నాంపూర్, మంచిరేవుల, పీరంచెరువు, హైదర్షాకోట్, బండ్లగూడ, కిస్మత్‌పూర్ గ్రామాలలో స్థానిక కౌన్సిలర్లు, కార్పోరేటర్లు, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ ఛైర్మన్ వెంకటేష్ యాదవ్, మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్, వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలు పుర ప్రముఖులతో కలిసి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు అమ్మవారిని భక్తితో పూజించిన భక్తులు విజయ దశమి సాయంత్రం నిమజ్జనం చేసి, జమ్మిని పంచి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హైటెక్ సంస్థలు ఎన్ని వచ్చినా, ఆధునిక టెక్నాలజీ ఎంత పెరిగినా ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అయిన భారతావనిలో సంస్కృతి పరిరక్షణకు యువకులు పెద్ద పీఠ వేస్తారని దసరా ఉత్సవాలు మరోమారు నిరూపించాయి. దసరా ఉత్సవాలలో ఎక్కడ చూసినా వయోజనులతో పాటు యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాలు విజయవంతంగా ముగియడంలో కీలకపాత్ర పోషించారు. కోకాపేట్, ఖానాపూర్, హైదర్షాకోట్, బండ్లగూడ జాగీర్ గ్రామాలలో రావణ దహనం కార్యక్రమం లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఈ రావణ దహన కార్యక్రమంను తిలకించారు. రావణ దహనం సమయంలో వందలాది మంది ఒక్కసారిగా జైశ్రీరాం.. జైజై శ్రీరాం... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. హైదర్షాకోట్‌లో డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దసరా వేడుకల్లో పుర ప్రముఖులు, కార్పోరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను భక్తిసాగరంలో ఒలలాడించాయి.

## బిసిలు ఐక్యతతో రాజ్యాధికారాన్ని సాధించాలి: ఆర్. కృష్ణయ్య పిలుపు

**బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పగడాల సుధాకర్ నియామకం**

సైఫాబాద్, అక్టోబరు 24 ప్రభాతవార్త: దశాబ్దాలు తరబడి అన్ని రంగాలలో అన్యాయంకు గురవుతున్న బిసిలు ఐక్యతతోనే రాజ్యాధికారాన్ని సాధించగలుగుతారని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య సూచించారు. దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న బిసిలకు చట్టసభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించినప్పుడే న్యాయం చేసినట్లునని చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలకు పైగా గడిచిందని, ఇప్పటికైన పాలకులు, అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్‌లు కల్పించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం నాడిక్కడ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల సుధాకర్‌ముదిరాజ్‌ను బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా నియమించి, నియామకపత్రాన్ని అందించి ఆయన మాట్లాడారు. ప్రతి బిసి చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్‌లు సాధించేందుకు కంకణం కట్టుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో బిసి సంక్షేమం, అభి వృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన సుధాకర్ భవిష్యత్తులో బిసిలకు మరింతగా న్యాయాన్ని, సహకార్ని పూర్తి స్థాయిలో అందించగలరన్న అశాభావాన్ని కృష్ణయ్య వ్యక్తం చేశా



పగడాల సుధాకర్‌కు నియామక పత్రాన్ని అందిస్తున్న ఆర్.కృష్ణయ్య

రు. పగడాల సుధాకర్ మాట్లాడుతూ తనపైన నమ్మకం ఉంచి బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శిగా నియ మించిన ఆర్.కృష్ణయ్యకు ధన్యవాదాలు తెలిపారు. కే ంద్ర స్థాయిలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటి కప్పుడు తెలుసుని ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో ఉద్య మించి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గుజ్జ కృష్ణ, ఎర్ర సత్యనారా యణ, నీల వెంకటేష్, సి.రాజేందర్, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్, నందగోపాల్, శివా, జిల్లపల్లి అంజీ తదితరులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో వైభవంగా దసరా ఉత్సవాలు



దసరా ఉత్సవాలలో పాల్గొన్న చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్

చార్మినార్, అక్టోబరు 24 ప్రభాతవార్త : దసరా పండుగను పాతబస్తీ ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన దుర్గా మాత విగ్రహాలను ఊరేగింపు నిర్వహించిన అనంతరం హుస్సేనీసాగర్‌లో నిమజ్జనం చేశారు. ఘాన్సీ బజార్‌లో బెంగాలీ అసోసియేషన్ ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత విగ్రహానికి చార్మినార్ ఎసిపి రుద్ర భాస్కర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండప ప్రతి నిధులు దీపాంకర్ పాల్ మంజరీ నస్కర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బోరబండ ఇన్స్‌పెక్టర్‌పై సస్పెన్షన్ వేటు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 24, ప్రభాతవార్త : విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బోరబండ సిఐపై సీపీ ఆఫీస్‌కు అటాచ్ చేసిన హైదరాబాద్ సిపి సందీప్ శాండిల్య మంగళవారం బోరబండ పోలీస్ స్టేషన్‌కు ఆకస్మికంగా తనిఖీలు చేసిన సీపీ రౌడీషీటర్లను గుర్తించాలని సిఐని వెంట తీసుకెళ్లిన సీపీ శాండిల్య ఆయన పరిధిలో ఎలాంటి రౌడీ షీటర్ల ఇళ్ళను సిఐ రవి గుర్తించక పోవడంతో వెంటనే సిపి కార్యాలయానికి అటాచ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

### కేసులు నమోదు

యూసుఫ్‌గూడ, అక్టోబర్ 24, ప్రభాతవార్త : ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కార్యక్రమానికి ఫ్లెక్సీలు, జెండాలు కట్టి నందుకు కొందరు ఫిర్యాదు మేరకు రహ్మత్‌నగర్ కార్పోరేటర్ సిఎన్‌రెడ్డి, అతని అనుచరులపై కేసులు నమోదు అయినట్లు బోరబండ పోలీసులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి ప్రచార ఫ్లెక్సీలను గాని, పోస్టర్లను గానీ ఏర్పాటు చేయవద్దని పోలీసులు పేర్కొన్నారు.

## అస్బెస్టాస్ కాలనీలో రావణ దహనం

కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 24, ప్రభాతవార్త : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని అస్‌బెస్టాస్ కాలనీలో దసరా పర్వ దినాన్ని పురస్కరించుకుని జరిగిన రావణ దహనం కార్యక్ర మంలో కార్పోరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలిసి ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ గాంధీ మాట్లా డుతూ చెడుపై గెలిచే విజయానికి ప్రతీకగా రావణాసుర దహనం జరుపుతారని, చెడుపై మంచి సాధించిన విజయా నికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ మానవాళికి ఓ సందేశం అన్నారు. మీరు చేసే ప్రతి కార్యం ఆ దుర్గామాత ఆశీస్సులతో విజయం చేకూరాలని, సకల శుభాలు కలగాలని ప్రజలందరు సుఖసంతోషాలతో ఆనందంగా దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని అదేవిధం గా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని చెప్పారు. చాలా పవిత్రమైన పండుగ అందరికి విజయం కలగాలని కోరుకుంటున్నా నని పండుగను చక్కటి వాతావ రణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందదాయకంగా సంతోషక రంగా జరపుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి



దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న గాంధీ

నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. జమ్మి పూజ చేసిన తరువాత బంగారం (జమ్మి) ని పంచి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ సంవత్స రంలాగానే ఈ సంవత్సరం కూడా పండుగను ఘనంగా జరుపుకో వడం చాలా సంతోషకరం అని దుర్గామాత అనుగ్రహంతో శేరిలింగంపల్లి, రాష్ట్ర ప్రజలంతా దుర్గామాత అనుగ్రహం తో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గాంధీ ఆకాంక్షించారు.

## ధూమపానం ఆరోగ్యానికి హానికరంపై సదస్సు

కంటోన్మెంట్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణకు స్మోకింగ్ చేయరాదని వినియోగదారుల హక్కుల సంస్థ జాతీయ అధ్యక్షులు నవీన్ శర్మ తెలిపారు. యాంటి స్మోకింగ్ ధూమపానం చేయరాదని మంగళవారం సికింద్రాబాద్ స్టేషన్ వద్ద స్టాప్ స్మోకింగ్,స్టార్ట్ లివింగ్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం అని నినిదాలు చేస్తూ ప్లే కార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విని యోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రామగిరి హరిబాబు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మహవీర్ జైన్,ఉపాధ్యక్షులు శికుమార్, ప్రతినిధులు రవి, నాగేశ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ స్టేషన్ వద్ద స్టాప్ స్మోకింగ్, స్టార్ట్ లివింగ్ అంశంపై అవగాహన సదస్సులో పాల్గొన్న వినియోగదారుల హక్కుల సంస్థ అధ్యక్షులు నవీన్ శర్మ తదితరులు

## సాయిబాబా ఆలయంలో లక్ష పుష్పార్చన

బేగంపేట అక్టోబరు 24,ప్రభాతవార్త : రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని నల్లగుట్ట మినిస్టర్ రోడ్డులోని శ్రీ సాయిబాబా సమాజం లో ఈ నెల 22వ తేదీ నుంచి శ్రీసాయిబాబా 105వ మహా సమాధి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం రోజున స్వామి వారికి లక్ష పుష్పార్చన కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమాన్ని వీక్షిం చేందుకు ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. స్వామి వారికి నిర్వహించిన లక్ష పుష్పార్చన కార్యక్రమానికి జంట నగరాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఉదయం గం 6లకు అభిషేకం,శ్రీసాయి సహస్రనామార్చన,గం 8.30నిల నుంచి గం 12వరకు లక్ష పుష్పార్చన ,మధ్యాహ్న హారతి,దూప హారతి,సంధ్యాహారతి,కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

## వివేకానంద్‌ను బలపర్చాలి

నిజాంపేట్, అక్టోబర్ 24, ప్రభాతవార్త: 2023 ఎలక్షన్స్ సందర్భంగా 11 డివిజన్‌లోని గ్రీన్ ఆవెన్యూస్ రెసిడెంట్స్‌లో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ప్రజా సమస్యలు తెలుసుకొని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కెపి వివేకానంద్‌ను బలపరచవసిందిగా కోరారు. ఈ మేరకు కాలనీ వాసులు ఎంతో సంతోషంతో వివేకానంద్‌కు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ రవికిరణ్ వాకలపూడి, మాజీ సర్పంచ్ నగేష్‌చారి, డివిజన్ ప్రెసిడెంట్ రామకృష్ణ, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు: సిఐ

బేగంపేట అక్టోబరు 24,ప్రభాతవార్త : ఎన్నికల సందర్భంగా ఎలాంటి నేరాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు రాంగోపాల్‌పేట ఇన్స్‌పెక్టర్ జి.లింగేశ్వర్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. రాంగోపాల్‌పేట పరిధిలోని రౌడీ షీటర్ల కదలికలను ఆయన మంగళవారం పరిశీలించారు.వారిని కలుసు కుని వారికి ముందస్తు హెచ్చరికలు జారీ చేసారు.ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలకు పాల్పడవద్దని,సత్ప్రవర్తనతో మెలగాలని వారికి సూచించారు.అలా కాకుండా ఎక్కడైనా గొడవలను ప్రోత్సహించినా,పాల్గొన్నా తీవ్రమైన చర్యలు ఉంటాయని వారిని హెచ్చరించారు.పోలీసుల నిఘా ఉంటుం దన్నారు. ఇన్స్‌పెక్టర్ వెంట అడ్మిన్ ఎస్సై మల్లిఖార్జున్ సిబ్బంది ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్

చాంద్రాయణగుట్ట, అక్టోబరు 24 ప్రభాతవార్త : పాతనగర ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన ప్రజా నాయకుడు స్వర్గీయ ఎస్.పాండు రంగారావు 22వ వర్ధంతి ఛత్రినాక మిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.పి. క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది.తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి స్వర్గీయ పాండు రంగారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మహిళలకు చీరలు,విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఆయన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండలి ప్రధానకార్యదర్శి ఎస్.పి.క్రాంతికుమార్,సభ్యులు బి.కార్తీక్ చారి ,బి.వెంకటేష్,అఖిల్,జి.కార్తీక్ కుమార్‌లు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా వేడుకలు



చార్మినార్,అక్టోబరు 24 ప్రభాతవార్త : ఘాన్సీ బజార్‌లోని మురళీధర్ మందిరంలో మంగళవారం వైభవంగా శ్రీశ్రీ రామకృష్ణ బెంగాలీ సేవాసమితి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు జరిగాయి.వేలాది మంది భక్తులు దుర్గామాతకు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు రాబిన్ పాల్,శేఖర్ మైధీతో పాటు పలువురు పాల్గొన్నారు.

## రావణ దహనం



రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త : దసరా పండుగ సందర్భంగా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో రావణ దహన కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పండుగలకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని తెలిపారు. రావణ దహన కార్యక్రమంలో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



హైదర్షాకోట్‌లో విజయ దశమి వేడుకలు జరుపుకుంటున్న బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, పురప్రముఖులు

## ధర్మంవైపు నిలబడే పార్టీలకు, అభ్యర్థులకు మద్దతు ఇవ్వండి

**స్వామి యోగేష్ ప్రభూజీ**



రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న స్వామి యోగేష్ ప్రభూజీ, శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, అక్టోబర్ 24, ప్రభాతవార్త : ఈ ఎన్నికల్లో దేశం కోసం, ధర్మం వైపు నిలబడే పార్టీలకు, అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని స్వామి యోగేష్ ప్రభూజీ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం హిందూ వాహిని, కుత్బుల్లాపూర్ భాగ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ మైదానంలో విజయ దశమి సందర్భంగా సోమావారం రాత్రి జరిగిన రావణ దహన కార్యక్రమానికి స్వామి యోగేష్ ప్రభూజీ, మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు హిందూ ధర్మం, దేశంకోసం నిలబడే పార్టీలవైపు ఉంటుందని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు హాజరై జై శ్రీరామ్, జై భారత్‌మాతకి జై అంటూ నినాదాలు చేశారు. కుహనా లౌకిక వాద పార్టీలకు బుద్ధిచెప్పి హిందూ ధర్మాన్ని కాపాడాలని కోరారు. అనం తరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా రాష్ట్రానికి, కుత్బుల్లాపూర్‌కు పట్టిన దుష్ట పాలనకు అంతం ఈ విజయ దశమి నుండే ప్రారంభం కావాలన్నారు. ఈ కార్యక్రమం లో హిందూ వాహిని రాష్ట్ర అధ్యక్షులు రాజు, గోరక్షన్ నరేష్, హిందూవాహిని నాయకులు, కార్యకర్తలు, వీహెచ్‌పి, ఏబీవీపీ, బజరంద్‌గధల్ సంఘాల సభ్యులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అన్ని స్థానాలలో పోటీ చేస్తాం

**టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

ధర్నాచౌక్, అక్టోబర్ 24, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అన్ని స్థానాలలో పోటీలో ఉంటుందని ఆపార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా స్పష్టం చేశారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయిన తరువాత కొన్ని మాధ్యమాల ద్వారా తెలుగుదేశం పార్టీ పోటీలో ఉండదు అంటూ విషపూరితమైన ప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి బలహీన వర్గాల అండ ఉందని, బలహీన వర్గాల భవిష్యత్తుకోసం పోరాడుతున్న తెలుగుదేశం పార్టీ గొంతును కొందరు కుట్రపూరితంగా నొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ఇటువంటి వదంతులను ఎవరూ నమ్మవద్దని కోరారు. బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పడిన తెలుగుదేశం పార్టీతోనే సామాజిక తెలంగాణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ నిర్మాణానికై తెలుగుదేశం పార్టీ 119 నియోజకవర్గాలలో పోటీ చేస్తుందని, తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవటానికి ప్రతి ఒక్క కార్యకర్త సంసిద్ధులు కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు పెద్దోజు రవీంద్రాచారి, ప్రకాష్‌ముదిరాజ్, ప్రశాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసీలకు బిజెపి, బిఆర్ఎస్‌లు సీట్లు కేటాయించకపోవడం దారుణం

**ఎమ్మె మహేందర్ కురుమ**



ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట నిరసన తెలుపుతూ మాట్లాడుతున్న కురుమ యువ చైతన్య సమితి నాయకులు

తార్నాక, అక్టోబర్ 24 ప్రభాతవార్త: బిసీ జనాభాలో అధిక శాతం ఉన్న తమకు బిజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ఎమ్మెల్యే సీట్లు కేటాయించకపోవడం దారుణంగా ఉందని రాష్ట్ర కురుమ యువ చైతన్య సమితి వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మె మహేందర్ కురుమ ఆరోపించారు. కురుమలకు ఎమ్మెల్యే సీట్ల ఎటాయింపులో తగిన ప్రాధాన్యతను ఇవ్వలేదని ఆరోపిస్తూ యువ చైతన్య సమితి ఆద్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట కురుమ యువ చైతన్య సమితి ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేసి బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఈ సంద ర్భంగా వర్కింగ్ ప్రసిడెంట్ ఎమ్మె మహేందర్ కురుమ మాట్లాడుతూ రాష్ట్ర జనాబాలో సుమారు 60లక్షల మంది కురుమలు ఉన్నారని మా జనాభా ప్రాతిపాదికన సీట్లను బీఆర్ఎస్, బిజేపీ, కాంగ్రెస్ పార్టీలు కేటాయించలేదని ఆరోపించారు. కేవలం కురుమలను ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నాయని ఇప్పటికైనా సీట్లను కెటాయించాలని డిమాండ్ చేశారు. 14 తాతం ఉన్న తమకు 7 సీట్లను కేటాయించాలని బిజేపీని పలుమార్లు కోరి వినతిపత్రాలను ఇచ్చినా అధ్యక్షులు కిషన్‌రెడ్డి, సునిల్ బన్సాల్, బీఆర్ఎస్ పార్టీలు తమను పట్టించుకోలేదని ఆరోపించారు. తమ కురుమలు తెలంగాణ కోసం పోరాడి అమరులైన వారు ఎంతో మంది ఉన్నారని ఐనా తమను ఏ పార్టీలు పట్టించుకోలేదని మహేందర్ ఆరోపించారు. దొడ్డికొమురయ్య, కోనపురాములు తెలంగాణ సాయుద పోరాటంలో అమరులయ్యారని గుర్తు చేశారు. టికెట్లను కెటాంచకపోతే బీఆర్ఎస్, బిజేపీకి వ్యతిరేకంగా ప్రచారం చేయడంతో పాటు వారి ప్రచారాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఆయా పార్టీలు తమకు సీట్లను కెటాంచాలని మహెందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బండారు శ్రీశైలం కురుమ, ఎమ్మె జీవన్ కురుమ, ఆర్ల నర్సింహ్మా,గణేష్ కురుమ,మహేష్ కురుమ, అనిల్‌కురుమ, రాజ్‌కుమార్‌కురుమ, రామకృష్ణ, హరీష్‌కురుమ,సాయితేజ కురుమ తదితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలను మంచిపనికి సంకల్పంగా తీసుకోవాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు చెబుతున్న గండిపేట మండల బిఆర్ఎస్ నాయకులు

నార్సింగి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ శాసన సభ్యులు టి.ప్రకాశ్‌గౌడ్‌కు గండిపేట్ మండల టీఆర్ఏస్ నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమ, మంగళ వారాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రకాశ్‌గౌడ్ ఇళ్ల టీఆర్ఏస్ నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కిటకిటలాడాయి. తమ అభిమాన నాయకులకు మిఠాయిలు ఇచ్చి, పుష్పగుచ్ఛాలిచ్చిన కార్యకర్తలు ఆనందంతో మురిసిపోయారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన రోజు దసరా ఉత్సవాలు జరుపుకోవడం యుగ,యుగా లుగా మన ఆచారంగా వస్తుందన్నారు. ఎవరి మతాచారాలను వారు ఆచరిస్తూ, ఇతరుల మతాలను గౌరవించడంతోనే మత సామరస్యత కాపాడబడుతుందన్నారు. హైదరాబాద్ మహా నగరం మినీ ఇండియాగా మారిపోయిందని, అన్ని మతాలు, అన్ని రాష్ట్రాల ప్రజలు ఇక్కడ ఉంటున్నారన్నారు. ఈ దసరా ఉత్సవం నుంచి మనం ఓ మంచి పనిని చేసేందుకు సంకల్పం తీసుకోవాలని, మన లోని చెడును తగ్గించుకోవడంపై దృష్టి నిలుపాలని సూచించారు. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసిన వారిలో బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, మండల టీఆర్ఏస్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సింహ్మ, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, టీఆర్ఏస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు శివా రెడ్డి, పత్తిరాజు, యాదమ్మ, సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాద వ్, ప్రవళిక కిరణ్, నాగమణి, పద్మ, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురేష్‌గౌడ్, నాగరాజు, నాయకులు ప్రేమ్‌గౌడ్, పాపయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హునార్ మహోత్సవ్ ముగింపు వేడుకలు



హునార్ మహోత్సవ్ లో ఆకట్టుకున్న కళాఖండాలు

బేగంపేట అక్టోబరు 24, ప్రభాతవార్త : సికింద్రాబాద్ జింఖానా మైదానంలో ఇటీవల ఏర్పాటు చేసిన హునార్ మహోత్సవ్ కళాఖండాల, వస్త్ర ప్రదర్శన మంగళవారం ముగిసింది. 12రోజుల పాటు నిర్వహించిన ఈ ప్రదర్శనకు జంట నగర వాసుల నుంచి విశేష స్పందన లభించింది.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వస్త్ర,కళా ఖండాలకు సంబంధించిన చేతి పనివారు గృహోపకరణ వస్తువులతో పాటు అవసరమైన వివిధ రకాలైన చేనేత వస్త్రాలు ఈ ప్రదర్శనలో ఉంచారు.చేతి వృత్తుల కళా ఖండాలను వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఈ ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమంలో ఎం.దీపక్ శుక్లా, హాసన్ అస్గర్,ఆర్.రాధ,ఎల్.మెహందీ హాసన్,మన్సూర్ అబ్బాస్‌లు పాల్గొన్నారు.

## తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తుంది

**తులసీ రామ్ విజయ్**

కంటోన్మెంట్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని ప్రయత్నాలు చేసిన వచ్చేది బిజెపి ప్రభుత్వ మేనని ఆ పార్టీ సీనియర్ నేత వర్రి తులసీరామ్ విజయ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలుపుకు కృషి చేస్తామన్నారు. మోడి ప్రభుత్వం అందిస్తున్న అవినీతి రహిత పాలనను చూసి ప్రజలంతా బిజెపి వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. రాష్ట్రంలో సమర్థవంతైన పాలన జరగాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు.

## ఇంద్రసేనారెడ్డికి అభినందనలు



ఇంద్రసేనారెడ్డి సన్మానిస్తున్న తిరుమల బ్యాంక్ చైర్మన్ నంగనూరి చంద్రశేఖర్

మలక్‌పేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త: త్రిపుర గవర్నర్‌గా నియామకమైన బిజెపి జాతీయ నాయకుడు ఎన్. ఇంద్రసేనారెడ్డిని మలక్పేట బిజెపి కార్యాలయంలో తిరుమల బ్యాంక్ చైర్మన్ నంగునూరు చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి శాలువాతో సన్మానించి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్రిపుర గవర్నర్గా ఇంద్రసేనారెడ్డిని నియమించడం అభినందనీయం అన్నారు బిజెపి పార్టీలో పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవిశంకర్ పాల్గొన్నారు.

## బాలాపూర్ పిఎస్ పరిధిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

సరూర్‌నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: ఎన్నికల నేపథ్యంలో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇన్స్‌పెక్టర్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పిఎస్ పరిధిలోని వాది-ఎ-సాలెం నుండి షాహీనగర్, అలైన్ కాలనీ, పీర్ కీ మండి, సాదత్‌నగర్, ఎర్రగుంట తదితర ప్రాంతాల గుండా ఫ్లాగ్ మార్చ్ జరిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో మహేశ్వరం డిసిపి శ్రీనివాస్, అడిషనల్ డిసిపిలతో పాటు ఎసిపి శ్రీనివాస్ ఎస్ఐలు, సిఐఎస్ఎఫ్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## బిజెపి అగ్రనేతలను కలిసిన అందెల శ్రీరాములు

సరూర్‌నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా ఎంపికైన అందెల శ్రీరాములు యాదవ్ బిజెపి అగ్రనేతలైన డాక్టర్ లక్ష్మణ్, ఈటెల రాజేందర్‌లను మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.



సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో బహుజన భారత్ పార్టీ సమావేశంలో పాల్గొన్న జాతీయ అధ్యక్షుడు వెంకటేష్ కస్‌బే

## ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో పూజలు



బేగంపేట అక్టోబరు 24,ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో మంగళవారం సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కోట నీలిమ వివిధ ఆలయాలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో రాంగోపాల్‌పేట మాజీ కార్పొరేటర్ శీలం ప్రభాకర్‌తో కలిసి వెళ్లి ఆలయంలో పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ అమ్మ వారి ఆశీస్సులు సనత్‌నగర్ నియోజకవర్గం ప్రజలందరిపైన ఉండాలని,వారందరిని చల్లంగా చూడాలని కోరారు.

## ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలి: ఎంపి డాక్టర్ లక్ష్మణ్

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త: విజయదశమి అందరి కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. దసరా పండుగ సందర్భంగా గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయకుమార్ దంపతులు డాక్టర్ లక్ష్మణ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించే విధంగా కార్యక్రమాలను నిర్వహించి వారి మనస్సులను చూరగొనాలని అన్నారు. ప్రజాభ్యుదయమే ధ్యేయంగా పనిచేసినప్పుడు ప్రశంసలు లభిస్తాయని, ఆ దిశలో ముందుకు సాగాలని డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

## అలతిపదాలతో సామాజిక అంశాలను హాస్య, వ్యంగ్య దోరణులతో అందించిన కవి రఘుశ్రీ

**ప్రసిద్ధ సాహితీవేత్త, కవి పండితులు ఆచార్య కసిరెడ్డి**



గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి

చిక్కడపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త: అలతిపదాలతో సామాజిక అంశాలను హాస్య, వ్యంగ్య దోరణులతో అందించిన కవి రఘుశ్రీ అభినందనీయులు అని ప్రసిద్ధ సాహితీవేత్త, కవి పండితులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో మానస ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో కీర్తి పురస్కారగ్రహీత ఉమ్మడిసింగు రాఘవరావు(రఘుశ్రీ) రచించిన 'చిరునవ్వు' గ్రంథావిష్కరణ, అంకితోత్సవ సభ సినీ దర్శకుడు డాక్టర్ నిష్టల గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. స్వర్గీయ ఉమ్మడిసింగు కృష్ణారావు 94వ జయంతి సందర్భంగా ఈ గ్రంథాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రముఖ సినీగేయకవి, రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణకు ఉమ్మడిసింగు కృష్ణారావు స్మారక జీవనసాఫల్య పురస్కారాన్ని అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి రామచందర్‌రావు, వి.శ్రీనివాస్, వి.భాను పాల్గొన్నారు. అనంతరం బాలమేధావి ధీమంత్‌కు రూ.25,116 ఆర్థిక సహాయాన్ని అందించారు.



దసరా ఉత్సవాల్లో పాల్గొన్న గోషామహల్ బిఆర్ఎస్ నాయకుడు మహేందర్ కుమార్



దసరా సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్, అభిమానులు

## సాయిబాబా పీఠంలో బాబా మహాసమాధి ఉత్సవాలు



సరూర్‌నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: నగర శివార్లలోని మీర్‌పేట్‌లోనున్న శ్రీ ద్వారకామాయి సాయిబాబా పీఠంలో శ్రీ షిర్డీ సాయిబాబా మహా సమాధి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. పీఠాధిపతి అయిన ప్రథమ దత్తావతారమైన శ్రీపాద శ్రీవల్లభుల వంశంలో 34వ తరానికి చెందిన పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ మంగళ శాసనములతో బాబా మహా సమాధి ఉత్సవాలతో పాటు విజయ దశమి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాకు అర్చనలు, అభిషేకాలు చేసిన స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి రమేష్, రిటైర్డ్ ఐఎఎస్ జానకి ఆర్ కొండపి, బోయి హైమవతి, మల్లాది విజయశ్రీ, రాధాకృష్ణ, లలిత్ సాయికుమార్, అరవింద, మీర్‌పేట్ ఎస్ఐ బాల్‌రెడ్డి, మల్లాది విజయలక్ష్మి, సుందరలక్ష్మి, ఎస్‌పి శాస్త్రి, విమలా శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో విజయదశమి సమ్మేళనం

సరూర్‌నగర్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: విజయ దశమి పర్వదినం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డికి నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బడంగ్‌పేట్‌లోని పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి నియోజకవర్గవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన వారు మంత్రికి పుష్పగుచ్ఛాలనిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కాలనీ సంక్షేమ సంఘాల వారు, కాలనీల ప్రజలు, పెద్ద సంఖ్యలో మహిళలు కూడా తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## మారుతినగర్‌లో సామూహిక కుంకుమార్చన

మలక్‌పేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మారుతినగర్‌లోని శ్రీప్రసన్నాంజనేయ స్వామివారి దేవాలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి అలంకారంతో అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. మహిళలు బతుకమ్మ ఆడుతు పాటలు పాడారు.

## నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న ఉప్పల

మలక్‌పేట, అక్టోబర్ 24 ప్రభాతవార్త: నాగోల్ శ్రీకట్టమైసమ్మ దేవాలయంలో శ్రీకనకదుర్గదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రావణ దహనం, షమీపూజ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పాల్గొని పూజలు నిర్వహించారు.


IN THE COURT OF THE I JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURT AT : SECCUNDERABAD
O.S NO. 711 OF 2023

Between
1) Noorjahan Begum
2) Syed Mubeen,
3) SayeedaFarheen Sultana ...Plaintiffs
AND
1) Mandal Revenue Officer, Secunderabad
2) All Concerned ...Defendants

To,
All Concerned
Please take notice that the above suit is filed by the Plaintiffs to declare them as the only legal heirs of the deceased Syed Nayeem S/o. Syed Suleman and the same is posted to **01/11/2023** for appearance in the abovesaid Court at **10:30 a.m** if any one wants to defend the said suit, shall attend the court in person or through counsel. Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined.

( BY ORDER OF THE COURT )
**AZIZ HUSSAIN**
**Advocates**
#245, A- Block, Al-Karim Trade Centre, Opp : Ranigunj Bus Depot, Secunderabad
**Ph: 9246563846**
**Counsel for Plaintiffs**

**PUBLIC NOTICE**

By and in the Order of the Hon'ble V th Senior Civil Judge court in O.S No. 593/ 2022, City Civil Court, Hyderbad ordered to serve summons to the Defendant through your Newspaper on behalf of my My client **P. Kiran Kumar Versus G. Vijaya Laxmi.** Please find enclosed a notice for publication in your esteemed Telugu daily so as to cover Hyderabad edition at the earliest in appropriate columns for information to the Respondent G. Vijayalaxmi to appear before the Hon'ble court on **6-11-2023** either in person or through her counsel on the above date and time of hearing failing which, case will be decided on merits in your absence.
(By the order of Hon'ble Court)
And I am requesting your esteemed Telugu daily to send two copies of the same to the undersigned for filing in the Court. The requisite charges may be collect from the bearer of this publication and issue stamped recipt for record. Thanking you.

**BATHULA KRISHNA**
**Advocate**
H.No: 6-1-351/1, H.M.R Pillar No: 1300, walker's town, Secunderabad-20
**Mobile: 9000055505**

## ఆశలకు పోయి ఆగం కాకండి

**- మళ్ళీ ఏర్పడేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**

**- తాండూర్‌లో గెలిచేది నేనే : ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**



బిఆర్ఎస్ పార్టీలో చేరిన కోర్విచెడ్ ఘని యువకులు

**బషీరాబాద్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల పరిధిలోని కోర్విచెడ్ ఘనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహారాష్ట్ర అంబన్న. మంగళవారం నాడు తాండూర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ఆశలకు పోయి ఆగం కాకండి. మళ్ళీ ఏర్పడేది బిఆర్ఎస్ ప్రభుత్వమే. తాండూర్‌లో గెలిచేది నేనే అని ధీమ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గాలి పోయిన బెలూన్ లాంటిదని, కాంగ్రెస్‌లో చేరుతున్న వారి పరిస్థితి నడి సముద్రంలో నావలా తయారైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు హన్మంతు, శివ, మోతిరాం, తిరుపతి తదితరులు ఉన్నారు.

## మందిపాల్ గ్రామంలో వాలీబాల్ పోటీలు



**చౌడపూర్ అక్టోబర్24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మందిపల్ గ్రామంలో వాలీబాల్ పోటీలను గ్రామ సర్పంచ్ ప్రమీల చంద్రశేఖర్ సహకారంతో, బీఆర్ఎస్ మండల యువ నాయకులు మఠం రాజశేఖర్ ఆధ్వర్యంలో పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ...యువకులు క్రీడల్లో రాణించి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంచుకొని క్రీడల్లో జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుగంశెట్టి శివ కుమార్, బాలరాజ్, చెన్నయ్య, నర్సింలు, చిన్నయ్య కేశవులు, కృష్ణ, ప్రసాద్, చంద్రకాంత్, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మా మీ బిడ్డను ఆశీర్వదించు

**-ప్రచారంలో మహిళను వేడుకుంటున్న వీర్లపల్లి**



తాటిగడ్డ తండాలో గిరిజన మహిళల ఆశీర్వాదం తీసుకుంటున్న వీర్లపల్లి శంకర్

**నందిగామ అక్టోబర్24, ప్రభాతవార్త :** అమ్మా మీ బిడ్డగా వచ్చాను...నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపమని షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ తనదైన శైలిలో వినూత్న ప్రచారం చేస్తున్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా నందిగామ మండలం తాటిగడ్డ తండాలో ప్రచారం చేశారు. వరంగల్ రైతు, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో పాటు 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తున్నట్లు వీటికి ఆకర్షితులై ప్రజలు పెద్ద ఎత్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. నిరుపేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతి పేదవారికి ఆరు గ్యారంటీ పథకాలు అందుతాయని అన్నారు. ప్రచారంలో ఎంపిటిసిలు చంద్రపాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ, దేపల్లే కుమార్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాత్లవత్ శ్రీను, జెట్టావత్ లక్ష్మణ్ నాయక్, రూప్‌సింగ్ జపెట్టావత్ తౌర్య, జెట్టావత్ వినోద్, తదితరులున్నారు.

## ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని కలిసిన మండల నాయకులు



పట్నం నరేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు

**బొంరాస్‌పేట్, అక్టోబర్24, ప్రభాతవార్త :** కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని కలిసి దసరా పండుగా శుభాకాంక్షలు తెలిపిన బొంరాస్‌పేట్ మండల బిఆర్ఎస్‌పార్టీ నాయకులు. దుద్యాల్ మండలం సంగాయిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ ఉపసర్పంచ్ కమల రాందాస్ పట్నం నరేందర్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బొంరాస్‌పేట్, దుద్యాల్ మండలాల అధ్యక్షులు యాదగిరి, చాంద్‌పాష, మహేందర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రమణ రెడ్డి, దేశ్యనాయక్, నేహ్రూ నాయక్, సోమ్‌నాథ్ పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన కొర్రెముల వార్డు సభ్యులు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రెముల గ్రామానికి చెందిన పంచాయతీ సభ్యులు దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మంత్రి మల్లారెడ్డిని మంగళవారం కలిసి పండుగ శుభాకాంక్షాలు తెలిపినట్లు పేర్కొన్నారు. మంత్రి మల్లారెడ్డిని ఆయన నివాసంలో కలిసిన పంచాయతీ వార్డు సభ్యుల్లో యెరుకల దుర్గారాజ్ గౌడ్, జువ్వ స్వామి, పర్నాటి బాబు, నాయకులు కోళ్ల యాదగిరి, కట్ట నగేశ్ గౌడ్, గొబ్బిరి మన్యం, వంగాల సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మంత్రి మల్లారెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన కొర్రెముల పంచాయతీ సభ్యులు దుర్గారాజ్ గౌడ్ తదితరులు

# అంగరంగ వైభవంగా దసరా వేడుకలు

**- జనరంజ కంగా శోభయాత్ర**

**- భక్తిశ్రద్ధలతో శమి పూజలు**

**- ఆకట్టుకున్న రావణ దహనం**

**- వేడుకల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే**



ప్రజలకు పాలపిట్ట దర్శనం కల్పిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



జమ్మి చెట్టు నుండి జమ్మిని తెంపుకుంటున్న చిన్నారులు

**తాండూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త:** తాండూరులో దసరా వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. హిందూ ఉత్సవ కేంద్ర సమితి ఆద్వర్యంలో సామూహిక దసరా వేడుకలను నిర్వహించారు. ఉత్సవ సమితి అధ్యక్షురాలు, మున్సిపల్ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు నేతృత్వంలో నిర్వహించిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర సమాచార పౌరసంబంధాలు, గనులు భూగర్భవనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి హాజరయ్యారు. డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, డిసిసిబి మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వీణ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విఠల్‌నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ రవిగౌడ్, నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారీ, పట్లోళ్ల బాల్‌రెడ్డి, పూజారీ పాండు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఉత్సవ సమితి ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా ముందుగా స్థానిక నెహ్రూగంజ్ లోని శ్రీ రేణుకా నాగ ఎల్లమ్మ దేవాలయం నుండి అమ్మవారి శోభయాత్ర నిర్వహించారు. ఆమ్మవారి చిత్ర పటాన్ని వాహనంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరెగింపు మర్రిచెట్టు కూడలి నుంచి గాంధీ చౌక్, భద్రేశ్వర చౌక్, మార్వాడిబజార్‌ల మీదుగా పాతతాండూరు శ్రీ భవానిమాత (భోనమ్మ) దేవాలయం వరకు జనరంజకంగా శోభయాత్ర కొనసాగింది. ఈ శోభయాత్రలో ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, వీరశైవ సమాజం, గౌడ సంఘం సభ్యులతో పాటు పట్టణ ప్రముఖులు, వివిద పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి ఆలయం దగ్గర సామూహిక దసరా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలు మాట్లాడుతూ.. తాండూరు ప్రాంత ప్రజలకు, హిందూ బంధువులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ఉత్సవ సమితి అభివృద్ధికి తమ వంతు పూర్తి సహాకారం అందిస్తామని అన్నారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా వేడుకల్లో పాల్గొన్న ప్రజలకు పాలపిట్ట దర్శనం కల్పించారు. పాలపిట్టను దర్శించుకుంటే ఏడాది అంతా మంచి జరుగుతుందనేది ప్రజల విశ్వాసం. ఆవెంటనే జరిగిన రావణాసుర దహనం ఆమితంగా ఆకట్టుకుంది. మంత్రి మహేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి నిర్వాహకులు ఏర్పాటు చేసిన రిమోట్ ద్వార రావణాసుర దహనం గావించారు. తదనంతరం శమిపూజా కార్యక్రమం నిర్వహించి ఒకరికొకరు జమ్మి పెట్టుకుని ఆలింగనంచేసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**ఆలయాల్లో ప్రత్యేక పూజలు..**

దసరా పర్వదిన వేడుకలను బుధవారం తాండూరులో ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. దసరా సందర్భంగా నియోజకవర్గంలో ప్రజలు చిన్నా, పెద్ద తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ఆనందోత్సాహల మధ్య జమ్మిని పంచుకున్నారు. తమతమ ఇళ్లలో పిండి వంటలు చేసుకుని కుటుంబసభ్యులతో కలిసి దసరా పర్వదిన వేడుకలను ఆనందంగా జరుపుకొన్నారు. ముఖ్యంగా విజయదశమిని పురస్కరించుకుని వివిద దేవాలయాల్లో ప్రజలుపెద్ద ఎత్తున బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాండూరులోని శ్రీ కాళికాదేవి ఆలయం, భద్రేశ్వర ఆలయాలతో పాటు పలు అమ్మవారి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయ అర్చకులు దేవతా మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అంతేకాకుండా కోత్త వాహనాలను ఆలయాలకు తీసుకువెళ్ళి పూజలు చేయించారు.

# కారు దిగి కాంగ్రెస్‌లోకి

**- వరుస వలసలతో.కారు సీట్లు ఖాళీ**

**- హస్తం గూటికి బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు**



కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు.

**బషీరాబాద్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి రెండు రోజుల పాటు వరుసగా చేరికలు జరిగాయి. బషీరాబాద్ మండలానికి చెందిన కుప్పన్‌కోట్ సర్పంచ్ పద్మ చందర్, బోజ్యనాయక్ తండా సర్పంచ్ శాంతిబాయి, కోర్విచెడ్ ఘని సర్పంచ్ సునీత, ఉప సర్పంచ్ శ్వేత, కంసాన్ పల్లి (యం) సర్పంచ్ అనురాధ, పద్మమ్మ ఉప సర్పంచ్, కొత్లాపూర్ సర్పంచ్ రవీందర్, బాబునాయక్ తండా సర్పంచ్ సూర్య నాయక్, బద్లాపూర్ సర్పంచ్ సుభాష్, గొట్టిగ ఖుర్దు సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, మాసాన్ పల్లి సర్పంచ్ భీమప్ప, మంతట్టి ఎంపిటిసి శ్రీధర్. ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా, సోమవారం విజయ దశమి సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు రాము నాయక్, మాజీ ఎంపిటిసి నరేష్ చౌహాన్, వాల్యానాయక్ తండా సర్పంచ్ శివ, హంక్యనాయక్ తండా సర్పంచ్ దేవ్‌సింగ్, బాద్లాపూర్ తండా సర్పంచ్ పూల్‌సింగ్, నంద్యానాయక్ తండా సర్పంచ్ శంకర్. నాయకులు కార్యకర్తలతో కలిసి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన సర్పంచ్‌లకు మనోహర్ రెడ్డి పార్టీ కండువాలు వేసి స్వాగతించారు. తాండూర్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం అందరం కలిసి పనిచేద్దామని మనోహర్ రెడ్డి అన్నారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫేస్టో నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. మనముందు మరికొంత మంది సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎన్నికలు సమీపిస్తున్న వేళ వలసలు ఇలాగే కొనసాగితే ఎమ్మెల్యే రొహిత్ రెడ్డి ఓటమి పాలవటం ఖాయం అని పలువురు చర్చించుకుంటున్నారు.

# దసరా వేడుకల్లో రాజకీయ దుమారం .!



సభా వేధిక వద్ద వాగ్వావాదానికి దిగిన నేతలు

**తాండూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరులో నిర్వ హించిన సామూహిక దసరా వేడుకల్లో రాజకీయ దుమారం రేగింది. హిందూ ఉత్సవ సమితి ఆద్వర్యంలో నిర్వహించిన సామూహిక దసరా వేడుకల్లో వ్యక్తిగత దూషనలకు వేధికగా మారింది. వేకల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అభివృద్ధికి మంత్రి మహేందర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిలు వేరు వేరుగా రూ.25లక్షల చొప్పున నిధులు కేటాయించారంటూ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ రాజుగౌడ్ పేర్కొనడంతో రాజకీయ దుమారం రేగింది. సామూహిక వేడుకల్లో భాగంగా గత కొన్ని సంవత్సరాల నుండి హిందు ఉత్సవ సమితికి భూమి కేటాయించడంతో పాటు లక్షల రూపాయల నిధులు కేటాయించామంటూ చెప్పుకుంటూ వస్తున్నారే తప్పా ఎక్కడా కలినిపించడం లేదంటూ.. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్ సబావేధికగా నిలదీశారు. దీంతో అక్కడే ఉన్న బీఆర్ఎస్ నేతలు వేధిక వద్దకు దూసుకువచ్చి కలుగజేసుకోవడంతో రెండు వర్గాల మద్య మాటల యుద్ధం కొనసాగింది. ఇరువర్గాల నాయకులు ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషనలకు దిగారు. సభా వేధిక ఉద్రిక్తంగా మారండంతో పోలీసులు అక్కడికి చేరుకొని నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం రాజుగౌడ్ కలుగజేసుకొని నిధుల కేటాయింపుకు సంబంధించి జీఓను చదివి వినిపంచారు. దీంతో వివాదం సద్దుమనిగింది. అయితే, ఉత్సవ సమితి వేధికగా అక్కడికి వచ్చిన తాండూరు పట్టణ ప్రజలు, ప్రముఖులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దసరా వేడుకలను సంతోషంగా జరుపుకోవాల్సిన కార్యక్రమాన్ని రాజకీయ వేధికగా మార్చడంపై విస్తుపోయారు.

## బిఆర్ఎస్ మండల మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ ఇబ్రహీం

**-తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి**



ఇబ్రాహీంకు నియామకపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే

**పెద్దేముల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ ఇబ్రాహీం మండల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో సయ్యద్ ఇబ్రాహీంకు మండల మైనార్టీ సెల్ ప్రదాన కార్యదర్శిగా నియమాకపత్రాన్ని పైలెట్ రోహిత్‌రెడ్డి అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి సిఎం కేసిఆర్ పెద్దపీట వేసిందని అన్నారు. మైనార్టీల కోసం మైనార్టీ బందు, శాది ముబారక్, గురుకుల పాఠశాలలను తదితర వాటిని ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. అభివృద్ధి. సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మండల మైనారీ సెల్ ప్రదానకార్యదర్శిగా నియమితులైన సయ్యద్ ఇబ్రాహీం మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో మైనార్టీల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించిన రోహిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్.శ్రావన్, యంపిటిసి వై.శ్రీనివాస్, వార్డు మెంబర్ మోహిద్, మైనార్టీ నాయకులు గౌస్, సజ్జాద్ తదితరులు పాల్గొన్నారు.

# టీపిసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**-కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ డాక్యనాయక్, ఉపసర్పంచ్ ఏల్లప్పగౌడ్**



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు.

**బొంరాస్‌పేట్, అక్టోబర్24, ప్రభాతవార్త :** టీపిసీసీ అధ్యక్షులు ఎంపి రేవంత్‌రెడ్డి సమక్షంలో కొడంగల్‌లోని అయన నివాసంలో బొంరాస్‌పేట్ మండలం ఎన్నమీదితాండ సర్పంచ్ దాక్యనాయక్, ఏర్పుమళ్ళ ఉపసర్పంచ్ ఏల్లప్పగౌడ్, మదన్‌పల్లితాండకు చెందిన యువనాకులు రాజునాయక్, బాపల్లితాండకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇతరపార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల కార్డు కళ్యాణలక్ష్మి ద్వార పేద మహిళలకు కళ్యాణలక్ష్మి పెంపుతోపాటు ఒక తూలం బంగారం కానుక, మహలక్ష్మి పథకం ద్వార మహిళలకు ప్రతినెల 2వేల 5వందలు, 5వందలకే వంటగ్యాస్ సిలిండర్, ఆర్‌టీసి బస్సుల్లో ఉచితప్రయాణం, రైతులకు ప్రతి ఏటా 15వేలు రైతు బంధు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరిపంటకు మద్దతు ధరతోపాటుగా అదనంగా 5వందల బోనస్, గృహజ్యోతి ద్వార ప్రతి కుటుంబానికి 2వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు ఇంటిస్థలంతోపాటు ఇంటి నిర్మాణం కోసం 5లక్షలు, ఉద్యమకారులకు 250చ,గ ఇంటి స్థలం, యువ వికాసం ద్వార విద్యార్థులకు 5లక్షలు. మండల కేంద్రంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు, చేయూత ద్వార నెలకు 4వేల పింఛను, 10లక్షలతో రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా వంటి ఆరు గ్యారంటీలను కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలుక బ్లాక్ అధ్యక్షులు జయకృష్ణ, మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్‌రాములుగౌడ్, జిల్లా పార్టీ వైస్‌ప్రెసిడెంట్ అంజిల్‌రెడ్డి, రాంరెడ్డి, వీరేశలింగం, నర్సింహనాయుడు, సంతోష్‌నాయక్, దేశ్యానాయక్, హీర్యానాయక్, తార్యానాయక్, రెడ్యానాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాజరాజేశ్వరి అవతారంలో అమ్మవారి దర్శనం

**-వైభవంగా సాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు**



శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**ఆమనగల్లు, అక్టోబర్24, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని శ్రీకన్యకపరమేశ్వరి ఆలయంలో దసర శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల 10వ రోజు అమ్మవారు రాజరాజేశ్వరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. శరన్నవరాత్రి ఉత్సవాల సంధర్భంగా శ్రీకనక్యపరమేశ్వరి ఆలయం నిత్యపూజలు, హోమాలు, వ్రతాలు, ప్రత్యేక పూజలతో విరజిల్లుతుండగా, భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, పురుషులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఉత్సవాలలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్ గుప్త ఉత్సవాల నిర్వహణను పర్యవేక్షిస్తున్నారు. ఆలయ పూజారులు శీనయ్య, దినేశ్‌శర్మ, గురూజీల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య నిత్య పూజలు, ఉత్సవ ప్రత్యేక పూజలు గావించారు. ఉత్సవాలకు తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రాంమోహన్‌గుప్త, ట్రస్టీ ఉపాధ్యక్షుడు బికుమాండ్ల పాండయ్యగుప్త, ప్రధానకార్యదర్శి బికుమాండ్ల నర్సింహ్మాగుప్త, కోశాదికారి బికుమాండ్ల శ్రీనివాస్‌గుప్త, పాపిశెట్టి రాము, కొట్ర మల్లేశ్, వర్తక సంఘం అధ్యక్షుడు కండెపాండురంగయ్య, కండె లింగయ్య, మేడిశెట్టి శ్రీధర్, కర్నాటి సురేష్, కొర్వి వెంకటయ్య, నర్సింహ్మాగుప్త, మంచుకొండ విష్ణువర్ధన్, కర్నాటి వరుణ్, కర్నాటి సంజు, కర్నాటి నిఖిల్, రేజింతల చంద్రమౌళి, కాసుల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

# ఘనంగా దసరా పండుగ వేడుకలు



జమ్మచేట్టుకు ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న నాయకులు



మంబాపూర్‌లో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**బొంరాస్‌పేట్ మండలంలో...**

**బొంరాస్‌పేట్, అక్టోబర్24, ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో దసరా పండుగా ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం దుర్గమాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరిరోజు ముగింపు సందర్భంగా భక్తులు ఆటపాటలతో అమ్మవారి విగ్రహాలకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం రావణదాహనం అనంతరం జమ్మిచేట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి జమ్మి ఆకులను తీసుకోని పెద్దల ఆశీర్వదం తీసుకున్నారు. విజయాలను చేకుర్చే ఆ విజయ దుర్గమ్మ ఆశీస్సులతో పాడి పంటలతో తమ గ్రామాలు పచ్చగా ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ దసరా పండుగాను ఉత్సహంగా జరుపుకున్నారు. తుంకిమెట్ల గ్రామంలో మంగళవారం భక్తులు ఆటపాటలతో దుర్గమాత విగ్రహంను సమీప చెరువులో నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలపెద్దలు, యువకులు, మహిళాలు పాల్గొన్నారు.

**పెద్దేముల్ మండలంలో..**

**పెద్దేముల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా జరుపుకునే విజయదశమి వేడుకలను సోమవారం మండలంలోని ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలోని దేవాలయాల నుంచి గ్రామస్థులు ఊరెగింపుగా వెళ్ళి శమి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికోకరు జమ్మి పెట్టుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తల్లిదండ్రులకు, సోదరి సోదరిమణులకు, పెద్దలకు పండుగ శుభాకాంక్షలు తెలిపి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. కొత్త బట్టలు ధరించి పిండి వంటలు ఆరగించారు.

**వికారాబాద్‌లో...**

**వికారాబాద్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** చెడుపై మంచి గెలిచిన రోజుగా దసరా పండుగను అభివర్ణిస్తారు. ఈ దసరా పండుగ వేడుకలు వికారాబాద్‌లో సోమవారం ఎంతో ఘనంగా జరుపుకొన్నారు.. పట్టణంలోని ఆలంపల్లి మైదానంలో భారీ రావణాసుర విగ్రహ ప్రతిమను ఏర్పాటు చేశారు. అక్కడికి శ్రీ అనంత పద్మనాభ స్వామివారిని ఊరేగింపుగా తీసుకువచ్చి రావణ దహనం కార్యక్రమం నిర్వాహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అదేవిధంగా మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. రావణ దహనం కార్యక్రమాన్ని వీక్షించేందుకు పట్టణ ప్రజలే కాకుండా చుట్టూర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. రావహణ దహనం అనంతరం జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చి పుచ్చుకుని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమీషన్ సభ్యులు ఎన్.శుభప్రదపటేల్, నాయకులు మేక శేఖర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనంద్, ఇతర ప్రముఖులు



స్వామివారి వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనంద్ దంపతులు